## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ ఏఈ కి వినతి.



బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జనవరి 31.

బయ్యారం మండలంలోని జగ్గుతండా పంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం జగ్గు తండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి మండల విద్యుత్ ఏఈ సుమన్ ని కలిసి వారి గ్రామంలో విద్యుత్ సమస్యలను విన్నవించారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఏఈ తొందరలోనే గ్రామపంచాయతిలో విద్యుత్ సమస్యలను పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.దీనితో సర్పంచ్, ఉపసర్పంచ్ ఏఈ ని శాలువాతో సన్మానించారు.కొత్తగా ఎన్నికైన సర్పంచ్,ఉపసర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపారు.

## జిడిపి పల్లిలో పశు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం విజయవంతం



కల్లూరు, జనవరి 31: ప్రజా ప్రజా వేదిక ప్రతినిధి

పశుగణాభివృద్ధి మరియు పశువర్ధక శాఖ ఏడి రూపు కుమార్ ఆధ్వర్యంలో కల్లూరు మండలం జిడిపి పల్లి గ్రామంలో పశు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం నిర్వహించారు. ఆయన గ్రామంలోని రైతులకు పశువుల గర్భకోశ వ్యాధుల పట్ల పలు సూచనలు తెలిపారు. పాడి రైతులు తమ పశు వులను ఈనిన మూడు నెలల్లో చూడు కట్టించాలని, చూడు కట్టించిన మూడు నెలల తర్వాత పశువు గర్భ నిర్ధారణ గోపాలమిత్రుల ద్వారా చేసుకోవాలని సూచించారు. పాడి పశువుల సరియైన యాజమాన్యం నిర్వహణ లోపం కారణంగా పశువులు తిరిగి తిరిగి కట్టుటకు వస్తున్నాయని, రైతులు పశు వులకు ఎండు గడ్డి, పచ్చి రొట్టతో సహా దాన రూపంలో పోషకాలు అందించడం ద్వారా పశువులు బలంగా ఉండి కట్టు నిలుస్తుందని అన్నారు. శిబిరంలో 25 గేదెలకు, 15 దూడలకు నత్తల ఇంజక్షన్స్, పేల నివారణకు ఇంజక్షన్స్ వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత, సూపర్వైజర్ లక్ష్మణ్, గోపాల మిత్రాలు బి రవి, విజయ్ కుమార్, అప్పారావు, ప్రసాద్, పాడి రైతులు పాల్గొన్నారు.

## కల్లూరు మండలశీ లింగాల వాసి రోడ్డు ప్రమాదంలో మృతి



కల్లూరు జనవరి 31 ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి:

కల్లూరుమండల పరిధి లింగాల గ్రామానికి చెందిన సీనియర్ లారీ డ్రైవర్ మేకల రమేష్ డ్యూటీ నుంచి ఇంటికి వచ్చిన చాలా రోజులు తరువాత సొంత గ్రామంలో, ఇంటికి సమీపంలో ఉన్న పొలం చూడటానికి సరదాగా నడుచుకుంటూ వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో అతివేగంతో అదే దారిలో వెళ్లే కారు ఒక్కసారిగా అతనిఢీకొని వెళ్ళింది. ఈ ప్రమాదంలో పూర్తిగా, స్పృహ కోల్పోయిన అతనిని ఖమ్మం లో గల ఓ ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స కోసం తీసుకుని వెళ్లారు. 15 రోజులు చికిత్స తీసుకొని, మృత్యువుతో పోరాడి చివరికి శుక్రవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు ఇతనికి భార్య నిర్మల కుమారుడు ఉదయ్ కుమార్ (15) కుమార్తె ప్రియాంక (13)ఉన్నారు అనంతరం మృతుడు భౌతిక కాయాన్ని శవ పరీక్షల నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ దావ ఖానాకు తరలించారు విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు రమేష్ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు రమేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనో ధైర్యాన్ని కలుగజేశారు.

## తెలంగాణ రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నేలకొండపల్లి జనవరి 31 ప్రజావేదిక న్యూస్

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్ను శనివారం స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం రాధ, తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎం రాధా మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ముద్రించడం అభినందనీయమన్నారు. క్యాలెండర్ ఆకర్షణయంగా ఉండడంతో పాటు క్యాలెండర్ లో ఉన్న సమాచారం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయడం, నిత్యం రైతుల వెన్నంటే ఉండడం, వారి సాధక బాధల్లో పాలుపంచుకోవడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పై అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు



సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నర్సింహారావు, మారుతి కొండలరావు, మోటాపురం సర్పంచ్ ఏలూరి రామారావు, ఎలమద్ది లెనిన్, ఏఈఓలు శిరీష, ఇతర రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలు






నేలకొండపల్లి జనవరి 31 ప్రజా వేదిక న్యూస్

నెలకొండపల్లి మండలం బోదులబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ముగింపు కార్యక్రమంలో ఎంపీడీవో ఎం ఎర్రయ్య, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ చలపతిరావు, బొదుల బండ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, పాల్గొని గెలుపొందిన క్రీడలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మంచిగా రానికి మన మండలానికి మంచి పేరు తేవాలని జిల్లా రాష్ట్రస్థాయి బహుమతులు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పిఎంఆర్ ట్రస్ట్ నుండి ప్రగతి మరియు ప్రసాద్, అఖిల్ స్థానిక పాఠశాల హెచ్ఎం నిర్మల సూరపనేని రామకృష్ణ,స్థానిక బొదులబండ పంచాయతీ కార్యదర్శి సాహెబ్ అలీ, చెన్నారం పంచాయతీ కార్యదర్శి యన్ రవి, పిఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పునీత డాన్ బోస్కో మహోత్సవం....




### డాన్ బోస్కో పవిత్ర జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం.. బిషప్ సగిలి ప్రకాష్.



తల్లాడ, జనవరి 31, ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి.

ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, పినపాక డాన్ బోస్కో సంస్థ నందు పునీత డాన్ బోస్కో మహోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వాగతం నృత్యంతో ఖమ్మం మైత్రాసన కాపరి బిషప్ సగిలి ప్రకాష్ ను, గురుపుంగవులను మరియు మత కన్యలను మరియు సంఘస్తులను ఆహ్వానించారు. తదనంతరం సంస్థ సుపీరియర్, రెక్టర్ అయినా ఫాదర్ ప్రదీప్ తొలిపలుకులలో పునీత డాన్ బోస్కో జీవితం గురించి క్లుప్తంగా చాలా చక్కగా వివరించారు. నిరుపేద కుటుంబంలో జన్మించి, రెండేళ్ల ప్రాయం లోనే తండ్రిని కోల్పోయిన, చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం, గట్టిపట్టుదలతో మంచి విద్యాబుద్ధులతో, చదివి, గురువుగా అభిశక్తులై శ్రీసభ పునీతులలో డాన్ బోస్కో ఒక అరుదైన, ఆశ్చర్యకరమైన, అద్భుతమైన, ఆనంద భరితుడైన పునీతుడని కొనియాడినారు. తదనంతరం ఖమ్మం మేత్రాసన కాపరి బిషప్ సగిలి ప్రకాష్ మరియు తదితర గురువులచే పరిశుద్ధ దివ్య పూజను భక్తి,శ్రద్ధలతో సమర్పించినారు. ఈ సందర్భంగా బిషప్ మాట్లాడుతూ ఆడండి, పాడండి, గంతులు వేయండి, నాట్యమాడండి, కానీ, పాపం మాత్రం చేయకండి. అని పలికిన డాన్ బోస్కో మాటలను ప్రతి ఒక్కరు పాటించాలని, ఉన్నతమైన ఆశయాలుతో జీవితాన్ని గడిపి,నడిపినటువంటి డాన్ బోస్కో ప్రేరణతో ప్రతి ఒక్కరి జీవించాలని బోధించారు. విచారణ గురువులు ఫాదర్ రాజేష్ మాట్లాడుతూ డాన్ బోస్కో జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని క్రైస్తవుల సహాయ మాత ప్రార్థన సహకారంతో డాన్ బోస్కో ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందాం అన్నారు. అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ రాజీవ్ సువార్త పాఠనాన్ని చాలా చక్కగా ఆలపించారు. దివ్య బలి పూజను చక్కటి పాటలతో ఫాదర్ డేవిడ్ సుందర్, సిస్టర్ కమల మరియు వారి కొయర్ బృందం చే చక్కగా పాటలు ఆలపించారు. తదనంతరం డాన్ బోస్కో మహోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు. చివరిగా విశ్వాసులందరికీ ప్రేమ విందును ఏర్పాటు చేసిన.. ఈ కార్యక్రమంలో పలువురు గురువులు, మత కన్యలు ఉపదేషులు సంఘస్తులు పూర్వ విద్యార్థులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.